జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం | 21 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 7



## మనుషుల అక్రమ రవాణాను అరికట్టాలి

సిడిపివోగంధం పద్మావతి



2

# నిడమనూరు చైర్మన్ పీఠం ఎవరిని వరించేనో..!

మార్కెట్ చైర్మన్ రేసులో
ఆనలుగురు నాయకులు...
ఆశావహుల ఎదురుచూపు...
ఎమ్మెల్యే అనుచరులకు
దక్కనున్న చైర్మన్ పీఠం
బిసి జనరల్ స్థానం కావడంతో
భారీగా పెరిగిన పోటీ



నిడమనూరు, ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి): నిడమనూరు, త్రిపురారం మండలాల పరిధిలో విస్తరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పలువురు తమదైన శైలిలో ఆశావహులు పావులు కదుపుతున్నారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఆశావహులు అధినేత చుట్టూ చక్కర్లు కొడుతుందన్నారు .నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బిసిజనరల్ కేటగిరికి కేటాయించడంతో చైర్మన్ గిరిపై ఆశలు పెట్టుకున్న రెండు మండలాలకు చెందిన బిసినేతలు ఇప్పటికే బడా నాయకుల ఆశీస్సుల కోసం తంటాలు పడుతున్నారు.నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ కాలం గతంలో రెండేళ్ల పాటు ఉండేది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ..మిగతా 2లో



## ఎదురు తిరిగితే టిసి ఇస్తాం

కుడ కుడ హెడ్మాస్టర్ బెదిరింపు..?

చివ్వెంల, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): విద్యార్థులకు మంచి చదువు రావాలంటే ప్రైవేట్ పాఠశాలల్లో వేసుకోవాలి.మాకు ఎదురు తిరిగితే టిసి ఇస్తామని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెదిరించిన సంఘటన మంగళవారం చివ్వెంల మండలం కుడ కుడలో చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం చివ్వెంల మండలం కుడ కుడ ఉన్నత పాఠశాలలో కొందరు విద్యార్థులను పాఠశాల గేటు బయట ..మిగతా 5లో

## హమ్మయ్యా... అందరూ సై అన్నారు.. మాకు న్యాయం చేయమన్నారు

వైటిపిఎస్ మలి విడత
ప్రజాభిప్రాయ సేకరణలో
సమ్మతి తెలిపిన ప్రజలు
భూ నిర్వాసితులకు పరిహారం
శాతం స్థానికులకే ఉద్యోగాలు
కల్పించాలన్నారు







మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా దామరచర్ల మండలం వీర్లపాలెం లో నిర్మితమవుతున్న...యాదాద్రి మెగా అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాలతో మంగళవారం జరిగిన రెండవ విడత ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది.... ఈ ప్రజాభిప్రాయ సేకరణ పై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొనగా... అధికారులు గాబరా పడి భారీ పోలీస్ బలగాలను మోహరించారు... కానీ ప్రజల నుండి ఎలాంటి వ్యతిరేకత లేకుండా... నిర్మాణానికి ముక్తకంఠంతో అంగీకారం తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 36 వేల కోట్ల రూపాయలతో నిర్మాణం జరుపుకుంటున్న యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ ఇప్పటికే దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ క్రమంలో విశాఖ, ముంబై కి చెందిన స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ శాఖకు ఫిర్యాదు చేయటం, వారు గతంలో ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలంటూ తెలంగాణ జెన్కో అధికారులను ఆదేశించడంతో మంగళవారం జెన్కో సిఎండి రిజ్వి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ పవర్ ప్లాంట్ సమీపంలో చేపట్టారు. ప్లాంటు యొక్క ఉత్పత్తి సామర్థ్యాలు, వినియోగించే బొగ్గు, నీటి వనరులు, కాలుష్యం నివారణ కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి జెన్కో డైరెక్టర్ అజయ్ ..మిగతా 2లో



## హమ్మయ్యా... అందరూ సై అన్నారు..

# మాకు న్యాయం చేయమన్నారు

మొదటి పేజీ తరువాయి...

ముందుగా సభలో వెల్లడించారు. ఆపై కొనసాగిన చర్చలో

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ:- స్థానిక మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేలాదిమందికి ఉపాధి కల్పించే యాదాద్రి పవర్ ప్లాంట్ దేవాలయం లాంటిది అన్నారు. ఉద్యోగాల కల్పనలో 70 శాతం స్థానికులకే అవకాశం కల్పించాలన్నారు.పరిసర గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.పంట పొలాలు,ప్రజలు కాలుష్యం బారిన పడకుండా అది నా తన టెక్నాలజీని ఉపయోగించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎన్ భాస్కర్ రావు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ ఏర్పాటులో అన్ని సౌకర్యాలు వున్న ఈ ప్రాంతంలో నిర్మించాలంటూ తన నివేదిన ను మన్నించి అప్పటి సి ఎం కెసిఆర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో వైటిపిఎస్ కోసమే కాకుండా, ఎన్ టి పి సి కోసం కూడా 1600 ఎకరాల భూమిని అదనంగా సేకరించటం జరిగిందని, ఆపై వారు తమకు అక్కర్లేదంటూ తెలిపారని, ఆ రైతులకు పరిహారం అందలేదని, వారి భూములను వారికి తిరిగి అప్పగించాలని కోరారు. పార్టీలకతీతంగా ప్లాంటు నిర్మాణానికి అనుకూలంగాఎప్పుడో తమ అభిప్రాయం తెలిపామని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేయకపోవడం వలన వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా అవుతుందని అన్నారు. ప్లాంటుకు పది కిలోమీటర్ల లోపల ఉన్న ప్రతి గ్రామాన్ని ప్లాంట్ రేడియేషన్, కాలుష్య ప్రభావిత గ్రామాలుగా గుర్తించాలని కోరారు. ఆయా గ్రామాలలో పర్యావరణ సమతుల్యం కోసం విరివిగా మొక్కలు పెంచాలని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వీరితోపాటు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పర్యావరణవేత్తలు మొత్తం 48 మంది సభ ప్రాంగణంలో తమ అభిప్రాయాలను వ్యక్తపరచగా, మరో 22 మంది లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందరూ ప్లాంట్ నిర్మాణానికి ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు.

### పోలీసుల అత్యుత్సాహం:

ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా సుమారు 700 పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్థానికంగా ఎలాంటి వ్యతిరేకత లేకపోయినా భారీగా ఉన్న ఖాకీలను చూసి జనాలు అవాక్కయ్యారు. సభా ప్రాంగణానికి వచ్చే ప్రతి ఒక్కరిని ఆధార్ కార్డు చూపాలంటూ కోరడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ జరిగే చోటుకు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న దామరచర్ల మండల కేంద్రంలో షాపులను మూసివేయించడం పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనం గా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు సైతం సభలో ప్రస్తావించడం గమనార్హం. ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోద ముద్ర లభించడంతో ఇకనైనా ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి అవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్లుడాక్టర్ పురుషోత్తం రెడ్డి, డాక్టర్ ఎం రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, వీర్లపాలెం తాజా మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు,పర్యావరణవేత్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## నిడమనూరు చైర్మన్ పీఠం

# ఎవరిని వరించేనో..!

మొదటి పేజీ తరువాయి...

తర్వాత మూడేళ్లకు పెంచుతూ ప్రకటించకపోవడంతో ఆశావహులు పోటీపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డిల ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నారు. పదవి ఎవరిని వరిస్తుందోనని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఆశగా చూస్తున్నారు. తమకే వస్తుందని కొందరు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు పదవీకాలం పెంచడంతో కొత్త చైర్మన్ నియామకానికి వెళ్లైయింది. దీంతో గతంలో ఒకరికి జెడ్పిటిసి చేసిన అనుభవం, మరొకరికి ఎంపిటిసిగా,సర్పంచ్ గా అనుభవం ఉండడంతో పాటు పదవి పొందేందుకు ఎమ్మెల్యేతో టచ్ లో ఉన్నట్లు సమాచారం.2024 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ప్రచారంలో ముందు వరుసలో ఉండి పార్టీకి ఎనలేని కృషి చేయడంతో గట్టిగానే పోటీ ఉంది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఏడు మండలాలకు ప్రొటో కాల్ ఉండడంతో పాటు, ఎమ్మెల్యేతో సహా ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది. నిడమనూరు,త్రిపురారం మండలానికి ఎమ్మెల్యే అనుచరులతో పాటు నిడమనూరు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి అనుచరుల్లో ఒకరైన మొదటి నుంచి తన వెంటే ఉంటూ అతి సన్నిహితుడైన అంకతి సత్యం, పిసిసి డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య,పసుపులేటి సైదయ్య నాయుడు,అంకతి వెంకటరమణలతో పాటు పలువురు ఆశావహులు పోటీపడుతున్నారు.ఈసారి మార్కెట్ కమిటీ బిసిజనరల్ స్థానం కావడంతో చైర్మన్ గిరి తనకు తప్పకుండా వరించే అవకాశం ఉంటుందని అతని సన్నిహితులు అనుకుంటున్నారు.



### సానుభూతి ఫలించేనా...

నిడమనూరు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి అనుచరుడు ,నిడమనూరు మండలం తుమ్మడం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అంకతి వెంకటయ్య తనయుడు నిడమనూరు మాజీ జెడ్పీటిసి అంకతిరుక్మిణి సత్యం, నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం అదేవిధంగా నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ముంగి శివమారయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య యాదవ్,వీరిద్దరు పార్టీ కోసం పనిచేసే వారికి వచ్చే సానుభూతితో ఈసారి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అనుచరుల్లో ఒక్కరు మాజీ ఎంపిటిసి ముంగి శివమారయ్య యాదవ్, మరోకరు నిడమనూరు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి శిష్యుడు తుమ్మడం మాజీ సర్పంచ్ అంకతి వెంకటయ్య తనయుడు నిడమనూరు మాజీ జెడ్పీటిసి అంకతిరుక్మిణి సత్యంలల్లో అవకాశం ఎవరికి దక్కుతుందని గుసగుసలు గట్టిగా వినిపిస్తున్నాయి. నిడమనూరుకు చెందిన బీసీ నేత గత జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు పార్టీ కోసం పనిచేస్తూ, పార్టీకి సేవలు అందిస్తున్నారన్న కోణంలో అతని పేరు కూడా పరిశీలనలో చూడవచ్చునని సమాచారం.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి పార్టీకి విధేయుడుగా ఉంటున్నటువంటి ముంగిశివమారయ్య కూడా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడని కమిటీ చైర్మన్ లను కొనసాగించినట్లయితే కులాల ఈక్వేషన్ లో భేదాభిప్రాయాలు వచ్చేటటువంటి అవకాశం ఉందన్న సమాచారం కూడా ఉంది. ఎందుకంటే గతంలో మార్కెట్ చైర్మన్ గా ఎస్సీ,రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారికి పనిచేసిన అనుభవం ఉంది.కాబట్టి మళ్లీ బిసి సామాజిక వర్గానికి ఇస్తారా? అని ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి .నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పలువురు మార్కెట్ చైర్మన్ రేసులో ఉన్నారు. అదేవిధంగా బిసి జనరల్ స్థానంలో సామాజిక వారికి అవకాశం కల్పించాలన్న వాదన బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఇంతకుముందు త్రిపురారంకు కేటాయించిన పదవిని తిరిగి అదే మండలానికి ఇవ్వడం సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇటీవల అనూహ్యంగా నిడమనురుకు చెందిన సీనియర్ నాయకుడు ,మాజీ ఎంపిపి ఎడవెల్లి రంగశాయిరెడ్డి పేరు తెరమీదకు రావడంతో అధిష్ఠానం చైర్మన్ ఎంపిక విషయంలో ఆచితూచి అడుగు వేసే యోచనతో ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది..నాగార్జున సాగర్ నియోజకవర్గానికి చెందిన నల్లగొండ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా మంకెన చిన్న కోటి రెడ్డి గెలుపొందడంతో ఎమ్మెల్సీ కోటిరెడ్డి వర్గం నియోజకవర్గంలో మరింత ఉత్సాహంతో వుంది. ఈ నేపథ్యంలో జనరల్ స్థానంలో రెడ్డిని కూర్చోపెట్టాల్సిన అనివార్య పరిస్థితులపై ఆ సామాజిక వర్గం ఆశగా ఎదురుచూస్తోంది.

# మనుషుల అక్రమ రవాణాను అరికట్టాలి

**సిడిపివోగంధం పద్మావతి**




నిడమనూరు,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): మనుషుల అక్రమ రవాణాను నిరోదించడం అందరి బాధ్యతని అనుముల ప్రాజెక్ట్ సిడిపివో గంధం పద్మావతి అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని కేజిబివి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మనుషుల అక్రమ రవాణా,స్వరక్షా డే కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సిడిపివో గంధం పద్మావతి మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతి పెద్ద నేరంగా ఉంది.ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు.ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని ముక్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికి అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు .అదేవిధంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు , లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ,న్యాయ శాఖల సమన్వయంతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించినట్లు పేర్కొన్నారు .సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా ను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు.అక్రమ రవాణాకు గురి అయినా పిల్లలను శ్రమ దోపిడీ,అవయవాల దోపిడీ,లైంగిక దోపిడీకి అమ్ముతున్నారు.నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయినా సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు .గ్రామ పరిధిలో అవగాహన కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశతో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహాలకు అమ్ముతున్నారు.అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు .స్వరక్ష డే కార్యక్రమంలో లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో కేజిబివి ఎస్ వో పి .పద్మరాణి సూపర్వైజర్,సైదా బేగం,రాజరాజేశ్వరి, ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్ ,ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ అనిల్ కుమార్, అంబర్ సింగ్,మిథాలీరాజ్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె నర్సిరెడ్డి,ఉపాధ్యాయుని మనోహరి, శ్రీదేవి సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ,తదితరులు ,పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం ఇంధన సంస్థల మాక్ డ్రిల్

సూర్యాపేట రూరర్ ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి )మాక్ డ్రిల్ పరిశీలించిన ఎస్పి ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రముఖ ఇంధన సంస్థలకు తెలిపిన ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ పెట్రోలియం, గ్యాస్ పైప్ లైన్ నిర్వహణ, ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులు, ప్రజలకు అవగాహన కల్పించడం లో భాగంగా ప్రముఖ ఇంధన సంస్థలు హిందూస్తాన్ పెట్రోలియం, గెయిల్ ఇండియా లిమిటెడ్, పిఐఎల్ పెట్రోలియం సంస్థల అధ్వర్యంలో సూర్యాపేట రూరల్ పరిది కేసారం గ్రామ శివారులో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ పరిశీలించారు. సంస్థ ల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రమాదాల ముందస్తు



సూచికకు గాను నిత్యం పర్యవేక్షణ, పూర్తి అత్యాధునిక సెన్సార్ సిస్టం తో అలారం ఏర్పాటు ఉన్నది ఎస్పి కి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వ్యవసాయ పనులు, రోడ్డు పనులు, బోర్ వెల్ పనులు, పట్టి తవ్వకాల సమయంలో ఇంధన పైప్ లైన్స్ లీక్ అవడంతో వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నది, దీనిపై సంస్థలు పూర్తిగా నిఘా ఉంచాలని తెలిపినారు. ప్రజలు, రైతులు , వ్యాపారులు మొదలగు వారు పనుల కార్యకలాపాల నిమిత్తం పైప్ లైన్ వెళ్ళే మార్గంలో, వ్యవసాయ భూముల్లో తవ్వకాలు జరిపేట ప్పుడు, బోర్ లు, డ్రిల్లింగ్ వేసేటప్పుడు సంస్థలకు సమాచారం అందించి ప్రమాదాల జరగకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ మాక్ డ్రిల్ నందు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పిఐఎల్ సంస్థ ప్రతినిధులు కిషోర్, దుర్గా ప్రసాద్, గేయిల్ సంస్థ డీ.జీ.ఎం యోగేష్, చీఫ్ మేనేజర్ వెంగల రావు, హెచ్ పి సి ఎల్ డీ.జీ.ఎం అంకయ్య, ఆపరేషన్స్ ఆఫీసర్ గౌతమ్ రాజ్, స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలతో కొద్దిలో తప్పిన పెను ప్రమాదం

**అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణం అంటున్న గ్రామస్తులు...**





మోతె ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి): మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో సిరికొండ రోడ్డు మార్గంలో కరెంట్ కరెంటు వైర్ తెగిపడడంతో అదృష్టవతు ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు అన్నారు . అధిక వోల్టేజ్ వల్లనే ఇలా జరిగిందని స్థానికులు చెబుతున్నారు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి అక్కడ కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్తది ఏర్పాటు చేసి కొత్త కరెంట్ వైర్ ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు .

**కరెంటు ఏఈ శాంతి వివరణ**

గతంలో అక్కడున్న ట్రాన్స్ఫార్మర్ కి టెన్ కెవి 15 కెవి ఉన్నదానిని 25 కెవికి మార్చిన వోల్టేజ్ సరిపోకపోవడంతో వైర్ కరెంటు వైర్ తెగిపడిందని అంటున్నారు. తక్షణమే రెండు మూడు రోజుల్లో అధిక ఓల్టేజ్ గల ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేసి కరెంట్ వైర్ లాగా ఇస్తామని తెలిపారు.



నల్లగొండ జిల్లా నూతన డిఎస్పీ

చండూర్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి నల్లగొండ జిల్లా నూతన డిఎస్పి శివరాంరెడ్డిని చండూరు మండలానికి చెందిన కస్తాల గ్రామం ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి నూతన డిఎస్పి శివరాం రెడ్డిని కలిసి మర్యాదపూర్వకంగా శాలువా పుష్పమాలను అందించి డీఎస్పీ శివరాంరెడ్డిని ప్రజలకు అండగా ఎల్లవేళలా సహకరించాలని కోరారు

## నిర్మాణం ఆలస్యం... వృధా అవుతున్న వేలకోట్ల ప్రజాధనం

**వైటిపిఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో.. గర్జించిన జూలకంటి**
**మాటలకే పరిమితమైన హామీ... ఏళ్లు గడిచినా కనిపించని గ్రీనరీ**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, ( ప్రజా జ్యోతి ): నిర్ణీత గడువులో పూర్తి చేయకుండా... ఏళ్ల తరబడి యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగిస్తున్నారని... దీనివలన అంచనా వ్యయం భారీగా పెరిగి వేలకోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా అవుతుందని... ఏండ్లు గడుస్తున్నా మాటలే తప్ప... ఎక్కడా గ్రీనరీ కనిపించడం లేదని.... స్థానికులకు ఉద్యోగాల కల్పన మాటలకే పరిమితమైందంటూ.... మాజీ ఎమ్మెల్యే,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి తనదైన శైలిలో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం తీరుపై మండిపడ్డారు. మంగళవారం దామరచర్ల మండలంలోని పీర్లపాలెం వద్ద ఏర్పాటు చేస్తున్న యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రెండో విడత నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ రెండవసారి ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో అనే అంశాన్ని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన మొదటివిడత ప్రజాభిప్రాయ సేకరణలో కాలుష్యాన్ని నివారించేందుకు విదేశీ బొగ్గు ను వినియోగిస్తామని తెలిపిన అధికారులు, ఇప్పుడు స్వదేశీ బొగ్గును వినియోగిస్తామని తెలపటం ఆశ్చర్యకరమైన అంశం అన్నారు. స్వదేశీ బొగ్గు వినియోగం ఎందుకు చేస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. ప్లాంట్ మొదలుపెట్టినప్పుడే 40శాతం గ్రీనరీ ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని, కానీ ప్రాజెక్టు నిర్మాణం 80 శాతం పూర్తి కావస్తున్నప్పటికీ ఎక్కడా మొక్కలు నాటిన ఊసే లేదన్నారు. ప్రాజెక్ట్ నుండి వెలువడే కాలుష్యం వలన ప్లాంటు చుట్టూ పది కిలోమీటర్ల పరిధిలోని మనుషులతో పాటు మూగజీవాలు, పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యంగా ప్లాంట్ పరిసర గ్రామాలలో మిర్చి, పత్తి పంటలు ఎక్కువగా పండిస్తారని ప్రాజెక్టు నుండి వెలుపడే దుమ్ము ధూళి వలన పంటలకు వాటిల్లే నష్టాన్ని ప్లాంటు యాజమాన్యం ఏ విధంగా భర్తీ చేస్తుందో ఖచ్చితమైన హామీ ఇవ్వాలని నిలదీశారు. ప్లాంటు కు పది కిలోమీటర్ల పరిధిలోని కాలుష్య ప్రభావిత గ్రామాలపై జెన్కో, ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాతావరణ సమతుల్యం కోసం విరివిగా చెట్లను పెంచాలని, ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్లాంట్ నిర్మాణం జరిగితే ఉపాధి అవకాశాలు దక్కుతాయని ప్రజలందరూ శాంతికాముకుల్లా నిర్మాణానికి మద్దతు తెలిపారని, అధికారులు మాట తప్పితే ఇక్కడి ప్రజలు ఉద్యమిస్తారని హెచ్చరించారు. అందరినీ సమీకరించి పోరాటం చేసేందుకు తాము ముందు ఉంటామన్నారు. త్వరగా ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. తనదైన శైలిలో ఒక్కో అంశంపై భావోద్వేగంగా రంగారెడ్డి చేసిన ప్రసంగం పై సభ ప్రాంగణంలోని ప్రజలందరూ చప్పట్లు, ఈలలతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## మండల కేంద్రంలో 70 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అనంతగిరి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద 70 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం 20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ,10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మండల కేంద్రానికి 70 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. గత పది సంవత్సరాలలో అనంతగిరి మండల కేంద్రం అభివృద్ధిలో వెనకబడిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో కోదాడ పట్టణానికి దీటుగా మండల కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, కొండపల్లి వాసు,నాయకులు దేగ కొండయ్య,పుల్లారెడ్డి, బాబు నాయక్,ఈదుల కృష్ణయ్య,దేగ శ్రీను, అంతయ్య, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డిటీ శ్రీధర్,డాక్టర్ రంజిత్ రెడ్డి కార్యదర్శి అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## పెసరు లింగారెడ్డికి ఘనంగా వీడ్కోలు



రాజాపేట, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండలంలోని చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా ఆంగ్ల ఉపాధ్యాయునిగా చక్కగా విధులు నిర్వర్తించిన పెసరు లింగారెడ్డి కి మంగళవారము పాఠశాలలో ఉపాధ్యాయ బృందము ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ మధ్యనే సెక్టోరియల్ ఆఫీసర్ గా జిల్లా కేంద్రంలో డీఈవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పెసరు లింగారెడ్డి కి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల్లో చల్లూరు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానం చేసారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుగుల రాజు, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం రమేష్, ఉపాధ్యాయులు ఎన్. స్వామి, హరిప్రసాద్, ఆశాలత, వనజ, వెంకటేశం, పిఈటి కోటేశ్వరరావు , రికార్డు అసిస్టెంట్ ఎండి గౌస్ పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకే ఫౌండేషన్ జాబ్ మేళాకి అపూర్వ స్పందన



హాలియా,పిబ్రవరి20(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలో ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకి అపూర్వ స్పందన వచ్చింది. మంగళవారం హాలియా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టే బోయిన అనిల్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు సాగర్ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత భారీ ఎత్తున పాల్గొన్నారు. జాబ్ మేళాకి ముఖ్య అతిథిగా మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి జాబ్ మేళాను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యనభ్యసించి విదేశాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం,లక్షల రూపాయల ఉద్యోగం వదులుకొని జన్మనిచ్చిన ప్రాంతానికి సేవ చేయాలనే సంకల్పంతో ఏకే ఫౌండేషన్ ద్వారా సాగర్ నియోజకవర్గ పరిధిలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కట్టే బోయిన అనిల్ కుమార్ సేవలు అభినందనీయమన్నారు. మెగా జాబ్ మేళాకి ఎడ్ బ్రిడ్జ,క్వేస్ క్రాప్ లిమిటెడ్,త్రెడ్జ టెక్ లిమిటెడ్, మారుతి సుజుకి,డీమార్ట్,యురేకా ఫోబ్స్ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని జాబ్ మేళాకు విచ్చేసిన యువతి యువకులు ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,సాగర్ ఎడమ కాలువ మాజీ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి,మాజీ జెడ్పిటిసి రావుల బిక్షం యాదవ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రావుల రాంబాబు యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఆరవ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి,మాజీ ఎంపీపీ చవ్వా బ్రహ్మానందరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,ఏకే ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి రవాణా చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ కోదాడ యువకులు

**ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**620 గ్రాముల గంజాయి స్వాధీనం**

**అంతా కోదాడకు చెందిన యువకులే**



కోదాడ టౌన్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: కోదాడ ఎక్సైజ్ పోలీసులకు గంజాయి రవాణా చేస్తూ ఆరుగురు యువకులు పట్టుబడ్డారు ఎక్సైజ్ సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం కోదాడ పట్టణంలో సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కోదాడకు చెందిన ఆరుగురు యువకులు 620 గ్రాముల గంజాయి అమ్మకానికి కారులో తీసుకెళుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టణంలో ఆప్కారి పోలీసులు జరిపిన దాడిలో వివిధ కుడళ్ళలో గంజాయి అమ్ముతున్న నేరగాళ్లు అరెస్ట్ అయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం సమయంలో ఆఫ్కారీ సూపర్డెంట్ లక్ష్మానాయక్, ఎక్సైజ్ సీఐ ఎం శంకర్, ఎస్సైలు రామకృష్ణ, యాదయ్య, గోవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగయ్య, ఉదయ్, రాము, నరేష్ సిబ్బందితో కలిసి పట్టణంలో రైడ్ చేయగా పోలీసులు ఖమ్మం క్రాస్ రోడ్డు, బొబ్బలమ్మ గుట్ట సమీపంలో, విష్ణు రామా థియేటర్ సమీపంలో గంజాయి అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 620 గ్రాముల గంజాయిని , ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కోదాడ పట్టణానికి చెందిన దిగుంట్ల ఉపేందర్ ,చిన్నపంగు అభిలాష్, షేక్ మతిన్, బి నవీన్ రెడ్డి, బెల్లంకొండ వినయ్, నవీన్ ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అమ్మిన సేవించిన చట్ట ప్రకారం నేరమని వారు సూచించారు. నిందితుల్లో దీకుంట్ల ఉపేందర్ చిన్న పొంగు అభిలాష్, షేక్ మతిన్ బూత్కూరి నవీన్ రెడ్డి దండ బోయిన నవీన్ వీళ్లంతా కోదాడకు చెందిన వారు కాగా బెల్లంకొండ వినయ్, నడిగూడెం మండలం రత్నవరానికి చెందిన వాడని ఆయన తెలిపారు.



## వంతెన నిర్మాణానికి సర్వే చేస్తున్న అధికారులు

నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి: మండలంలోని రత్నవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో ముత్యాలమ్మ వాగుపై ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో నూతనంగా కల్వర్టు నిర్మాణం చేపట్టేందుకు ఆర్ అండ్ బి అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులతో కలిసి మాజీ సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. కల్వర్టు శిధిలావస్త కు చేరటంతో ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని పలు గ్రామాల ప్రజల కోరిక మేరకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల దృష్టికి గ్రామస్తులతో కలిసి తీసుకెళ్లామని వారు వెంటనే స్పందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించడంతో అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. త్వరలోనే వంతెన నిర్మాణం అవుతుందని, దీంతో ఈ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరనున్నాయని అన్నారు. కార్యక్రమంలో అధికారులు సురేష్ నాయుడు,గ్రామస్తులు కలకొండ సాల్మన్ మొలుగూరి నరసింహారావు, పోలంపల్లి వెంకటేశ్వర్లు పప్పుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు...

## చిన్న మేడారం వాలంటీర్లకు టీ షర్టులు బహూకరించిన శ్రీరామ్ బేకరీ యాజమాన్యం




రాజపేట ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): రాజాపేట మండలంలోని చిన్న మేడారం జాతరలో వాలంటీర్లుగా కొనసాగు తున్న వారికి మంగళవా రం పారుపల్లి గ్రామానికి చెందిన కట్కూరి విజయ్ కుమార్ రెడ్డి శ్రీరామ్ బేకర్స్ యాజమాన్యం పక్షాన 100 టీషర్టులను బహుకరించారు. శ్రీరామ్ బేకర్స్ పేరుతో విజయ్ కుమార్ రెడ్డి ఇలాంటి ఆధ్యాత్మిక, భక్తి కార్యక్ర మాలకు సేవలు అందించడం పట్ల పలు గ్రామాల ప్రజలు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల ఉపేందర్, బర్మ శ్రీశైలం, బొమ్మగాని నర్సింహులు, బుడిగే కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొందుగులలో కురుమ సంఘం నూతన ఎన్నిక

రాజాపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని కురుమ హడాక్ కమిటీ ఆధ్వర్యంలో బొందుగుల గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు మంగళవారం వివరాలు చెప్పారు అధ్యక్షునిగా మాపు భాస్కర్, ఉపాధ్యక్షులుగా బాల్ద కరుణాకర్, గవ్వల బాలయ్యలను ఎన్నుకున్నారు. కమిటీకి సహకరించిన కురుమ కుల పెద్దలకు కన్వీనర్ వస్పరి సుధాకర్,కో కన్వీనర్ గౌర బక్కయ తదితరులు కృతజ్ఞతలు చెప్పారు.



## గ్రామాలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**నూతన ఎంపిడివో పవన్ కుమార్**

చింతలపాలెం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :- గ్రామాలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని నూతన ఎంపీడీవో పవన్ కుమార్ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల పదవి కాలం ముగిసినందున గ్రామాలాభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల



నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ కు పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో నూతన ద్వజస్తంభం కు ప్రత్యేక పూజలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): తిరుమలగిరి పట్టణము లోని శ్రీ గోధా క్షేత్రం లో వేం చేసి యున్న శ్రీ గోధా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో నూతన ద్వజ స్తంభ ప్రతిష్ట సందర్భంగా మంగళ వారం 2 వ రోజు ద్వార పూజలు, మండ లార్చనలు, ప్రతిష్టంగా, హెూమ ములు, పూర్ణాహుతి,నూతన ద్వజంకు ధ్యాన,ఫల,పుష్ప, శయ్యది వాసాలు నిర్వచించారు. ఈ కార్యక్రమములో జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్స్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య పాల్గొని పూజలు నిర్వహించారు.

## నేడు ద్వజ స్థంభ ప్రతిష్ట,శ్రీ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో నేడు నూతన ద్వజస్తంభ ప్రతిష్ట తో పాటు శ్రీ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రతిష్ట కార్యక్రమ నిర్వాహకులు ఇమ్మడి సోమ నరసయ్య తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమము లో కమిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు సంక పెల్లి నరసింహారెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద పద్మా రెడ్డి,గజ్జి ఉపేందర్,గుండా ఈశ్వరయ్య,కాకి వెంకట్ రెడ్డి, గొట్టిపర్తి వెంకటేశ్వరరావు,పందిరి సత్యనారాయణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాల్వ పల్లి గ్రామంలోని ఐబి కుంటలలో అక్రమంగా చెట్లను నరికివేత



రాజాపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామ పరిధిలోని ఐబి కుంటలలో చెట్లను అక్రమంగా నరికి వేసినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. మంగళవారం సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10 లారీలకు పైగా చెట్ల నరికివేత కట్టెలు సరఫరా కు సిద్ధంగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారితో ఫోన్లో మాట్లాడగా సరిగా స్పందించలేదు.

## రఘునాథపురంలో ఏకాదశి నగర సంకీర్తన



రాజాపేట, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) : రాజపేట మండలంలోని రఘునాథ పురం గ్రామంలో మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రియ భగవత్ భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ నగర సంకీర్తన చేయడం జరిగినది భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు ,సామల భాస్కర్ , బొద్దుల వెంకటేశం బింగి శివరాజ్ , కటకం సంతోష్ ,చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం ,బిజ్జాల ఈశ్వర్ ,ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్ ,దుదుక బాలాజీ ,బింగి అశోక్ , రేగొండ వెంకటేశం, బూరేల శ్రీనివాస్ చిప్ప సుదర్శన్ మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు ,బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్ ,బొడ్డు పాండరి,బల్ల నాగభూషణం,ఆడెపు శివ ,చేన్న నరసింహులు ,లోక శ్రీనివాస్, సామల రమేష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, ( ప్రజా జ్యోతి ): అక్రమంగా ఓ ఇంట్లో నిలువచేసిన 13 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనపరుచు కున్నట్లు సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ మంగళవారం తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఆలగడ ప గ్రామంలో జిల్లా బిక్షం అనే వ్యక్తి లబ్ధిదారుల నుండి తక్కువ రేటుకు కొనుగోలు చేసి 13 క్వింటాళ్ల బియ్యాన్ని ఎక్కువ రేటుకు అమ్ముకునేందుకు ఇంట్లో నిలువ చేసుకోగా, విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడి ఇంటిపై దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని బిక్షంపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గాంధీజీ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





చండూర్ ,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) చండూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, అధికారులుగా మరియు ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను అద్వితీయంగా నిర్వహించారు. ముఖ్యంగా చండూరు పట్టణంలో కాన్వాయ్ తో ముఖ్యమంత్రి పర్యటించి రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, మహాత్మా గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ పాఠశాల స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో ముఖ్యమంత్రి సాగు మరియు తాగునీటి పథకాలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం జరుగుతున్న సమయంలోనే విపక్షాలైన టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ (ఎం) పార్టీ కార్యకర్తలు చర్లగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, చండూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్ ను, గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, చండూరు నుండి గుర్రంపోడు, నాంపల్లి మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. చండూరు ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా నూతన నిర్మాణం చేయాలని కోరారు. దీనికి స్పందిస్తూ సీఎం మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలో ఈ సమస్యలన్నింటినీ పరిష్కారిస్తామని తెలిపారు. చండూరు ప్రధాన రహదారిలో సీఎం కాన్వాయ్ వెళుతున్న సమయంలో మున్సిపాలిటీ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు రావడంలేదని, యూనిఫామ్, షూ, సబ్బులు, నూనె రావడం లేదని ధర్నా నిర్వహిస్తుంటే అట్టి ధర్నా కార్యక్రమం దగ్గర సీఎం కాన్వాయ్ ఆపి, మున్సిపల్ కార్మికుల వద్దకు వెళ్లి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, తక్షణమే మీకు బకాయి ఉన్న జీతాలు అందిస్తామని, యూనిఫామ్, షూ, సబ్బులు, నూనె వెంటనే అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ దృశ్యాలను చూసిన ప్రజలు పాఠశాల యాజమాన్యంతో పాటుగా, ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా సి. హెచ్. శ్రవణ్, మునుగోడు ఎమ్మెల్యేగా కె. సాయిరాం, డిఇఓగా ఎం. శ్రీ తేజస్విని, ఎస్పీగా ఎన్. కావ్య శ్రీ, కలెక్టర్‌గా నిహారిక, కరస్పాండెంట్ గా ఎం. చందన, ప్రిన్సిపాల్ గా అభినవ్ కుమార్, మంత్రులుగా కె. శివప్రసాద్, ఎ. శివ చరణ్ తేజ, జె. హేమలత, వి. దీక్షిత తమ పాత్రలను అద్భుతంగా పోషించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థులంతా మాట్లాడుతూ తమ అనుభవాలను, భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జడ్పీ సీఈవో, డిప్యూటీ సివోలను కలిసిన నాయకులు

**తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం నాయకులు**

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాకు ఖమ్మం జిల్లా నుండి బదిలీపై వచ్చిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వివి అప్పారావు,డిప్యూటీ సీఈవో శిరీష లను తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘ నాయకులు మంగళవారం జడ్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో అప్పారావు,డిప్యూటీ సీఈఓ లను సాలువాలు,బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి పంచాయతీరాజ్ ఉద్యోగులు ఉన్నతాధికారుల సూచనల మేరకు నడుచుకుంటామని హామీ ఇచ్చారు. అనగా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి,తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ పంతిని శ్రీధర్ నాయుడు,నాయకులు గుయ్యని ప్రసాద్,భాణాల శ్రీనివాస్, వెంకటా చారి, మదన్మోహన్ రెడ్డి,శ్రీనివాసా చారి,గడ్డం వెంకన్న, విజయ కుమారి, లక్ష్మి,డప్పు మల్లయ్య,రాజేందర్ రెడ్డి,మోహినూద్దీన్,విజయ్ కుమార్,యాదగిరి, బాబురావు,ఖాసీం బాబు,శ్రీనివాస్,దిలీఫ్, నదీమ్, నవీన్, దశరథ మల్లేష్,రామకృష్ణ, పిచ్చయ్య, శిల్పిక,( పియాంక, రాధాకుమారి, శోభ మాణికుమార్, వరుణ్, రవి, భాస్కర్ బాబు,రణధీర్ రెడ్డి, రాము, నర్సింహ రావు, వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎదురు తిరిగితే టిసి ఇస్తాం

మొదటి పేజీ తరువాయి...



నిలబెట్టారు. అదే సమయంలో కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు అటు నుంచి వెళుతూ స్కూల్ లోకి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. దీంతో సరైన యూనిఫాం లేకపోవడంతో హెడ్మాస్టర్ ఇతర ఉపాధ్యాయులు పాఠశాల బయట నిల్చోపెట్టినట్లు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపారు. సంబంధిత ప్రధానోపాధ్యాయురాలని విద్యార్థులను బయట ఎందుకు నిలబెట్టారు అని అడగగా అడ్డగోలుగా మాట్లాడినట్లు వారు ఆరోపించారు. విద్యార్థులకు సరిపోని దుస్తులు ఇచ్చి వాటిని వేసుకుని పాఠశాలకు రావాలంటే విద్యార్థులు(బాలికలు)ఇబ్బంది పడుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవన్నీ తమకు తెలియదని పిల్లలు మాత్రం యూనిఫామ్ వేసుకుని స్కూలుకు రావాల్సిందేనని పేరెంట్స్ పై జులుం ప్రదర్శించారు. అదే సమయంలో కొంతమంది విద్యార్థులతో పాఠశాలలో శుభ్రం చేపిస్తుండడంతో ఇదేమిటి అని ప్రశ్నించగా మీ పిల్లలతో చేయించట్లేదని దురుసుగా సమాధానం ఇచ్చినట్లు తల్లిదండ్రుల పేర్కొంటున్నారు. విద్యార్థులకు సరిపడా దుస్తులు పంపిణీ చేయకుండా ప్రతి మూడవ వారం పేరెంట్స్ సమావేశాలు నిర్వహించకుండా విద్యాబోధన సక్రమంగా చేయడం లేదని పేరెంట్స్ ఆందోళన చేయగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతోనే పని చేపిస్తామని మీకు ఇష్టమైతే మీ పిల్లల తీసుకొని ప్రవేట్ పాఠశాలలో చేర్పించుకోవాలని సమాధానం ఇచ్చినట్లు పేరెంట్స్ తెలిపారు. తమకు ఎదురు తిరిగితే ఎవరి పిల్లలైనా టిసి ఇచ్చి పాఠశాల నుండి పంపిస్తామని బెదిరించడంతో బాధితులు జిల్లా విద్యాశాఖ అధికారి కి ఫోన్ లోనే ఫిర్యాదు చేశారు. కాగా ఈ పాఠశాలలో గత కొంతకాలంగా విద్యార్థులకు పాఠాలు బోధించాల్సింది పోయి పాఠశాల పనులతో పాటు తమ వ్యక్తిగత పనులు చేపించుకుంటున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. ఇటీవల ఇదే పాఠశాలలో పనిచేస్తున్న పీఈటి యూనిఫామ్ వేసుకోరాకపోవడంతో విద్యార్థిని చితక బాధగా విద్యార్థి దండలు పాఠశాల ముందు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీంతో అప్పట్లో జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ నియమించిన ఆ తర్వాత జిల్లా అధికారి ఆదేశాలను సంబంధిత శాఖ జిల్లా అధికారులు విచారణను అటకెక్కించి చేతులు దులుపుకున్నారు. దీంతో ఆ శాఖ జిల్లా ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతో మరో సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఒకే పాఠశాలలో పదే పదే తప్పులు జరుగుతున్న ఉన్నతాధికారులు అక్కడ ఉద్యోగులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు విమర్శలకు తావిస్తుంది. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి యూనిఫాం వేసుకో రాలేదన్న కారణంతో విద్యార్థులను తీసి ఇచ్చి పంపిస్తానని బెదిరించిన ప్రధానోపాధ్యాయురాలు పై తమ చర్యలు తీసుకొని,పాఠశాలలో విద్యార్థులతో పనులు చేపిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి అశోకుని వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

## 23.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెంలో మంగళవారం ఓ ఇంట్లో అక్రమంగా నిలువ చేసిన 23.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై గోపతి సతీష్ వర్మ తెలిపారు. దొండ వారి గూడెం గ్రామానికి చెందిన కటికర్ల వెంకయ్య పలువురు లబ్ధిదారుల నుండి ప్రజా పంపిణీ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడన్న పక్కా సమాచారంతో అతని ఇంటిపై దాడి చేసి నిలువ చేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వైద్య అధికారి కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించారు

మోతె ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి: మంగళవారం ప్రభుత్వ దావఖాన వైద్య అధికారి డా,ఎండి నజియా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాయన్ని సందర్శించి విద్యార్థులతో మానసికంగా ఉత్సాహాన్ని గురించి వివరించారు. మన జీవితంలో మనమే ముఖ్యం మని మనం ఉండడం వల్లనే మన వాళ్ళని మంచిగా చూసుకోగలమని



నమ్మకాన్ని కలిగించారు. అందరితో కలిసి ఆనందంగా, మానసికంగా, బలంగా ఉండగలిగితేనే ఏ సమస్య అయినా మనోధైర్యంతో ఎదుర్కొని జీవితాన్ని ముందుకు సాగిస్తామన్నారు. పరీక్షల్లో ఒత్తిడికి లోని తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, సుచరిత కస్తూర్బా గాంధీ విద్యాలయ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు

**పంచాయతీ కార్యదర్శి నరేష్**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ పనుల కోసం వచ్చే ప్రజల నుంచి తాను ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ అన్నారు. తనపై అఖిలపక్ష నాయకులు చేసిన ఆరోపణలు నిజం లేదని ఆయన వివరించారు. ఏదైనా చట్ట ప్రకారమే తాను వ్యవహరిస్తున్నానని తెలిపారు.

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనం స్వాధీనం





మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి): మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామం వద్ద ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సతీష్ తెలిపారు. సోమవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ సంతలో కొని 10 ఆవులను కోదాడ నుండి అచ్చంపేటకు తరలిస్తున్న టాటా ఏస్ వ్యాన్ ను మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి వెంకటాద్రిపాలెం గ్రామం వద్ద మంగళవారం స్వాదీనం చేసుకున్నామని, అందులో వాటిని గోశాలకు పంపించామని, అక్రమంగా ఆవులను తరలిస్తున్న ఎం.పహిం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేట బైపాస్ వద్ద పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్ వ్యాన్ ను ఆపి పరిశీలించగా, మూగజీవాలను ఒకదానిపై ఒకటి కుక్కి తరలిస్తుండటంతో ఎక్కడికి రవాణా చేస్తున్నారంటూ ప్రశ్నించగా సరైన సమాధానం రాకపోవడంతో పోలీస్ వారికి సమాచారం అందించారు. వారు వాహనాన్ని, ఆవులను అదుపులోనికి తీసుకోవడం జరిగిందని శ్యామ్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వనం మదన్మోహన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమం భరత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నవీన్ లు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి,ఫాతిమా భేగంలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దు.**
**తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు.**
**రెండు కుటుంబాలకు న్యాయం జరిగేలా కమిషన్ కృషి.**
**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): విద్యార్థులు మనోదైర్యంతో ఉండాలని,తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం ఇమంపేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,కొంకటి లక్ష్మి నారాయణ, రాంబాబు నాయక్ లతో కలిసి సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతో పాటు,షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు చదువు పై ఎకాగ్రత ను పెంచాకోవాలని,ఎలాంటి ఒత్తడికి లోనవకుండా మనోధైర్యం తో ముందుకు సాగాలన్నారు.సమస్యలకు చావే కారణం కాకూడదని సమస్యలు ఉంటే టీచర్లకు, తల్లిదండ్రులు కు తెలియజేసి సమస్యలను నివృత్తి చేసుకోవల్లన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదిలోనే ఆధారపడి ఉంటుందని ముఖ్యంగా బాలికలు సావిత్రి బాయి, ఫాతిమ బేగం లను ఆదర్శ%శీ%గా తీసుకోవాలని, దేశ భవిష్యత్తు కి ఆడపిల్లలే ఆధారం, అభివృద్ధి అని అన్నారు. భువనగిరి,సూర్యాపేట జిల్లా లలో జరిగిన సంఘటనలు యావత్తు తెలంగాణ ద్రిగ్బా%శీ%తి చెందిదని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని సంక్షేమ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టి మానసిక నిపుణులచె విద్యార్థులకు మానసిక ఒత్తిడికి లోనవకుండా తరగతులు చేపట్టే విదంగా కమిషన్ ప్రభుత్వానికి సిపార్సు చేస్తుందని తెలిపారు. రెండు కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఎక్సగ్రేషియా, ఉద్యోగం అందేలా కమిషన్ సిఫార్స్ చేస్తుందని స్పష్టం చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, అధ్యాపకులతో సమావేశం అయి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి విద్యార్థులతో తరగతి గదిలో వైష్ణవి, అస్మిత ల తోటి స్నేహితులు, తోటి విద్యార్థులతో కళాశాలలో ఏర్పాటు చేసిన పెర్వల్ కార్యక్రమం, తదుపరి సంఘటనలు విడివిడిగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులు పరీక్ష సమయంలో మనో ధైర్యాన్ని కోల్పోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడి పెంచ్చవద్దని స్నేహపూర్వక వాతావరణం లో పరీక్ష లు రాసేవిధంగా ప్రోత్సాహించాలని సూచించారు. తదుపరి పాఠశాల,కళాశాల వసతి గృహంను కమిటీ సందర్శించి గదులు, మరుగుదొడ్లు లను పరిశీలంచారు.తదుపరి వైష్ణవి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అదేవిధంగా అస్మిత కుటుంబ సభ్యులను కూడా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చారు.

కుల సంఘాలతో సమావేశమైన చైర్మన్,కమిటీ సభ్యులు షెడ్యూల్డ్ కులాలు అన్ని రంగాలలో రానిచ్చేందుకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.అన్ని సంక్షేమ పాఠశాలలో మానసిక నిపుణులచె ప్రత్యేక తరగతులు నిర్వహించేలా పైలట్ ప్రాజెక్ట్ చేసే విధంగా ప్రభుత్వానికి సిఫార్స్ చేయునున్నట్లు తెలిపారు.విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు,టీచర్లు ఒత్తిడి పెంచవద్దన్నారు.కుల సంఘాల నాయకులు జిల్లా లో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలో త్రాగునీరు కొరకు ఆర్ ఓ ప్లాంట్,నాణ్యమైన ఆహారం అందించాలని,మరుగుదొడ్ల మరమ్మతులు,ప్రహరీగోడల నిర్మాణం,సిసి కెమెరా లు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కమిషన్ కి వివరించారు.ముందుగా కొత్త వ్యవసాయ మార్కెట్ వసతి గృహంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులను మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్,ఎస్పీ రాహుల్ హెగ్డే కలిసి పుష్ప గుచ్చాలు అందజేసినారు.ఈ సందర్బంగా కలెక్టర్ ప్రభుత్వానికి అందజేసిన ప్రాధమిక నివేదిక తో పాటు,ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యుల వివరాలను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి,ఏ ఎస్ పి నాగేశ్వరావు,డి ఎస్ పి రవి,ఆర్డీవో కృష్ణయ్య,డి టి డి ఓ శంకర్,ఎస్ సి వెల్ఫర్ అధికారిని లత, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,ఆర్ సి ఓ అరుణ కుమారి,ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీలత కమిటీ సభ్యులు జ్యోతి పద్మ,ఓ ఎస్ డి ఉమ మహేశ్వరీ,డాక్టర్ అనిల్,డాక్టర్ స్రవంతి,కుల సంఘాల నాయకులు కోట గోపి,చిన్న శ్రీరాములు, బోడ శ్రీరాములు,నెమ్మది వెంకటేశ్వర్లు,నరసింహారావు,గుద్దేటి ఎల్లయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## ఏసీపీని సన్మానించిన టిడిపి నేత జక్కలి ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి) : చౌటుప్పల్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి మధుసూదన్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ సన్మానించారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకం గా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల టిడిపి అధ్యక్షుడు హలో బాయ్, నాయకులు సిలివేరు నరసింహ, నల్ల పర్వతాలు ,వహీద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పల్స్ పోలియో గురించి మండల సమావేశం



మోతె ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి ): అధికారులు ప్రజా ప్రతినిధులు మార్చి 3వ తేదీ నుండి నిర్వహించే జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోతె యందు మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ప్రజా ప్రతినిదులు, అధికారులు సహకరించాలని డా నాజీయ తబుస్సం కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె. సంఘమిత్ర, ఎంపీడీవో హరిసింగ్, ఎంఈఓ గోపాల్ రావు, సూపర్వైజర్ కమలమ్మ, కార్యదర్శి కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ది పేదల పక్షాన పోరాట స్ఫూర్తి..

**తనయులది సేవా స్ఫూర్తి**




మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, ( ప్రజా జ్యోతి ): పేదల పక్షాన సిపిఎం సీనియర్ నాయకులు నంద్యాల శ్రీనివాస రెడ్డి చేసిన పోరాట స్ఫూర్తిని, ఆయన తనయులు డాక్టర్ వేణుధర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి లు సేవా రూపంలో కొనసాగించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర నగర్ లో డాక్టర్ నంద్యాల చరిత, డాక్టర్ నంద్యాల సృజన సహకారం తో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి రంగారెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటం లో రాజీలేని పోరాటం చేసిన నంద్యాల శ్రీనివాస్ రెడ్డి సేవలను కొనియాడారు. ఆయన తనయులు, వారసులు పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20, ( ప్రజాజ్యోతి): ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాలకు పేరు తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం కళాశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయిస్తానని అన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి ఒత్తిడి లేకుండా చదివి ప్రతిభ చాటాలని ఆయన కోరారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి దస్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో క్రమశిక్షణ పట్టుదలతో చదివి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన ఆరోగ్యం, ఆహారపు అలవాట్లను తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, లయన్స్ క్లబ్ కోల సైదులు ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు హేమ్లా నాయక్,పి. వెంకటరమణ, పద్మ, మేరీ, షిబా, బాలాజీ ప్రణీత, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి



మునగాల ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో మంగళవారం సిసి రోడ్లు ను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పార్టీ అని నిరంతరం పేద ప్రజల కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు సతీష్, మాజీ సర్పంచ్ పుల్లూరి ఉపేందర్, ఉపాధ్యక్షుడు పుల్లూరి మైసయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి బాదావత్ వీరయ్య, వార్డు సభ్యులు కొల్లు వెంకటేశ్వరరావు, లెక్కల సుమతి, పల్లపు శ్రీలత, సురాపల్లి వెంకమ్మ, పల్లపు నాగరాజు, బాదావత్ రామ్ లాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కోదాడ శ్రీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మ్యాథ్స్ సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో శ్రీ స్కూల్‌కు రాష్ట్రస్థాయి ర్యాంకులు**




కోదాడ టౌను ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతి లో ఈనెల 19 న నిర్వహించిన మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో కోదాడ పట్టణానికి చెందిన శ్రీ ఎలైట్ పాఠశాల విద్యార్థులు 12 మందిహొ పూజ శ్రీ, నవ్య శ్రీ,నందిని,వర్షిని,సుదీక్ష, ఇమ్రాన్, లిఖిల్ ప్రీతివ్ ,అప్సతబ్సూమ్, కోమల్ సాయి మణికంఠ, చార్వి, అక్షయ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించి ప్రముఖ విద్యా వేత్త జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.కాగా మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ టి. నరేష్, కరస్పాండెంట్. వేదాంతరావు, పాఠశాల ఇన్చార్జులు సీతా లక్ష్మీ, దుర్గాప్రసాద్, గోదాదేవి, గంగ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# రేషన్ షాపులపై చర్య తీసుకోవాలి

**రెవిన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలి.**
**అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలి.**
**సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు రేషన్ షాపుల ద్వారా రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా సూర్యాపేట పట్టణంలో రేషన్ డీలర్లు సిండికేట్ గా మారి పేదలకు రేషన్ ఇవ్వకుండా రేషన్ బియ్యం కు బదులు డబ్బులు ఇస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం సూర్యాపేటపట్టణంలోని 7 వార్డులో జరిగిన సిపిఎం శాఖ సమావేశంలోఆయన మాట్లాడుతూ పేదలందరికీ రేషన్ షాపు ద్వారా మనిషికి 6 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉండగా,పట్టణంలోని రేషన్ డీలర్లు అందరూ కుమ్మక్కై పేదలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ బియ్యానికి బదులు పేదలకు కేజీకి రూ.10 చొప్పున నగతుఇస్తున్నాడనిఆరోపించారు.ఇదేమిటి అని ప్రశ్నిస్తే నీ దిక్కున్న చోట చెప్పుకోమని డీలర్లుబెదిరిస్తున్నారనిఅన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోరేషన్ డీలర్లు నిస్సిగ్గుగా బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్న రెవిన్యూ అధికారులు,జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలకు ఇవ్వవలసినరేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ అక్రమ సంపాదనకు మరిగిన రేషన్ డీలర్ల లపై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్ల లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రేషన్ షాపులో నిరంతరం తనిఖీలు చేయవలసిన రెవిన్యూ అధికారులు రేషన్ డీలర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఇటువైపు చూసిన నాదుడే లేదని విమర్శించారు.తక్షణమే రేషన్ డీలర్లు తమ పద్ధతిని మార్చుకోవాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మామిడి సుందరయ్య, వెంకటమ్మ, ధనమ్మ,రాములు,పుల్లయ్య,కవిత,మంజులతదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ ఏసీపీగా పదోన్నతి పొందిన అమరగాని కృష్ణయ్యను ఘనంగా సన్మానం

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్**

మునగాల ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): ఎల్బీ నగర్ ఏసీపీ గా పదోన్నతి పొందిన అమరగాని కృష్ణయ్యను ఘనంగా సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ . సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన అమరగాని కృష్ణయ్య పోలీస్ శాఖలో అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ఎల్బీనగర్ ఏసీపీగా బాధ్యతలు పొందడం పట్ల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు భాష్యం వంశి యాదవ్, బడేటి సాయి వంశీ యాదవ్ , హృతిక్ మంగళవారం నాడు హైదరాబాద్ ఎల్బీనగర్ లోని వారి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే బహుకరించి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కలకోవ గ్రామానికి చెందిన అమరగాని కృష్ణయ్య ఓ సాధారణ వ్యక్తి అతను అంచలంచెలుగా అత్యున్నత స్థాయికి ఎదగడం పట్ల అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ అమరగాని కృష్ణయ్య అమర గాని ఫౌండేషన్ ద్వారానిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్స్ ఏర్పాటు చేసి పలు గ్రామాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి అదేవిధంగా ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు కోచింగ్ సెంటర్లలో ఫీజు తగ్గించడం అదేవిధంగా బీదవాళ్లకు, ఆర్థిక సహాయం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమర గాని ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నందుకు. బీసీ విద్యార్థి సంఘం తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు. దొంతగాని నాగేశ్వరరావు, పోలంపల్లి మణికంఠ, శ్రీరామ్ హేమంత్ ,నిమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా టీయుడబ్ల్యూజే జిల్లా సర్వసభ్య సమావేశం

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో సిరి ఫంక్షన్ హాల్ నందు మంగళవారం టీయూడబ్ల్యూజే జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన టి యు డబ్ల్యూ జే సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా విలేకరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ అలీ విచ్చేసి విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐక్యత, పోరాటం , సాధన, టీ యూడబ్ల్యూజే లక్ష్యమని స్పష్టం చేశారు. రాజీలేని పోరాటాలు త్యాగాలతో నిర్మితమైన తమ సంఘానికి 62ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు, జర్నలిస్టుల సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్న సంఘం తమదని అన్నారు. జర్నలిస్టుల కనీస సౌకర్యాలు అయిన ఇంటి స్థలాలు,ఇండ్లు, ఆరోగ్య భద్రత, పిల్లలకు ఉచిత విద్యను సాధించుకునేంతవరకు అవిశ్రాంతంగా పోరాడుతామని విరాహత్ అన్నారు. మరో ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కనీస సౌకర్యాలైన ఇంటి స్థలాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బంటు కృష్ణ మరియు అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**నేడు కళ్యాణ మహోత్సవం.**
**కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తున్న వేముల వీరేశం కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



రామన్నపేట ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ద్వాజారోహణ, చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద ఘోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 21న స్వామి వారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, ఎదురుకోలోత్సవం, మూల మంత్రము, హెూమం కార్యక్రమాల అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహెూత్సవం ఇట్టి కార్యక్రమానికి నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం భవనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. కళ్యాణ మహెూత్సవంపహెూనంతరం. ఏళ్ల రాజశేఖర్ రెడ్డి బోడే శ్రీనివాసరెడ్డి పల్లె మల్లికార్జున్రెడ్డి పాండు యాదవ్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 22న పరివార దేవతల మూల మంత్ర హెూమాలు, చండీ హెూమం, రుద్ర హెూమం, మహా పూర్ణాహుతి హారతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. గ్రామం, ఇతర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## అంత్యక్రియలు అనంతరం అన్న సంతార్పణం కార్యక్రమం

**చేపట్టిన వైష్ణవి కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి**

పెద్దవూర,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి)మండలకేంద్రంలోనినీ మానాయక్ తండా గ్రామానికి,చెందిన,రమావత్,దానియా సోమవారంమరణించారు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలకు వచ్చిన బంధువులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబాలకి బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

